అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 27 డిసెంబర్ 2022 పేజీలు : 04

పింఛన్ దారులను ఆందోళనకు గురి చేయొద్దు

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి - 10,581 కొత్త పింఛన్లు ఇచ్చామని వెల్లడి

మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి, జెసి కేతన్‌గార్గ్

అనంతపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో

నోటీసులు అందించిన పింఛన్‌దారులను ఆందోళనకు గురి చేయకుండా వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలోమ్మ అధికారుల ను ఆదేశించారు. అర్హులైన వారిని గుర్తించేందుకు మాత్రమే వెరిఫికేషన్ చేస్తున్నామనే విషయం లబ్దిదారులకు సౌమ్యంగా, స్పష్టంగా తెలియజేయాలన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లు సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో పింఛన్లు తొలగించడం లేదని, వాస్తవానికి 10,581 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేశామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కొత్తగా అందించిన పింఛన్ల వివరాలు.. వృద్ధాప్య పింఛన్లు 3446, వితంతు పింఛన్లు 3493, వికలాంగుల పింఛన్లు 2466, చర్మ కళాకారులు 318, దప్పు కళాకారులు 203, ఏఆర్టి (హెచ్ఐవి తదితర రోగాల బాధితులు)437, ఒంటరి మహిళలు 63, మత్స్యకారులు 28, కల్లుగీత కార్మికులు 09, ట్రాన్స్ జెండర్లు 05, చేనేతకార్మికులు 113 మొత్తం 10,581మంజూరైనట్లు తెలిపారు.

అన్ని గ్రామ పంచాయితీలలో డిజిటల్ లైబ్రరీలను గ్రౌండింగ్ చేయండి : జిల్లాలో ప్రతి గ్రామ పంచాయితీలో డిజిటల్ లైబ్రేరీ గ్రౌండింగ్ జరిగేలా చూడాలని జిల్లాక లెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు మండలానికి 6 డిజిటల్ లైబ్రేరీలకు మాత్రమే నిర్మాణానికి అనుమతులు ఉన్నాయ ని, ఇక నుంచి ప్రతి గ్రామ పంచా యితీలో డిజిటల్ లైబ్రేరీ నిర్మాణానికి అనుమతులు ఇచ్చామన్నారు. కాంట్రాక్టర్లను ఎంపిక చేసి ప్రతి లైబ్రరీ గ్రౌండింగ్ చేసేలా చూడాలన్నారు. బిల్లులు విషయంలో గానీ, ఇసుక, స్టీల్ సరఫరాలో కానీ ఎటువంటి సమస్యలు లేవని డిజిటల్ లైబ్రేరీలతోపాటు గ్రామ సచివాలయ భవనాలు, ఆర్బికెలు, వెల్ నెస్ సెంటర్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ప్రేమ్‌చంద్, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, డ్వామా పిడి, వేణుగోపాల్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తు
జగనన్నతోనే సాధ్యం- మంత్రి

బ్రహ్మసముద్రం డిశంబర్ 26 ప్రభాతవార్త, విధ్యార్థుల బంగారుభవిష్యత్తు జగన్‌అన్నతోనే సాధ్యంఅని స్త్రీశిశు సంక్షేమశాకా మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు.8వ తరగతి విధ్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ పాఠశాల అవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅథిదిగా మంత్రి ఉఫాశ్రీచరణ్ హాజరై మాట్లాడుతూ విధ్యకు పెద్దపీట వేసినపార్టీ ఎదైనావుందంటే అది వైయస్‌అర్ కాంగ్రెస్ పార్టీనేఅన్నారు.గత ప్రభుత్వ హయంలో విధ్యార్థులను పట్టించుకొన్న పాపాన పోలేదని అన్నారు మన ప్రభుత్వం హయంలో నాడు-నేడు కార్య క్రమంద్వారా పాఠశాలల రూపురేకలు మార్చామని ప్రతి విధ్యార్థులు ప్రయివేట్ పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలలోమిన్న అన్న నినాదంతో ప్రభుత్వ పాఠశాలలో హాజరుపెరిగిందని అన్నారు. అమ్మవడి,జగన్న గోరుముద్ద వంటి కార్యక్రమాల ద్వారా విధ్యర్థులకు సకల సౌకర్యాలు కల్పించిన ఘనంత జగన్‌కే తక్కుతుందని అన్నారు.మన ముఖ్యమంత్రి విధ్యార్థులకు చేస్తున్న సేవలను విధ్యార్థుల తల్లిదండ్రులు గుర్తించి మీపిల్లలలను ఉన్నతశికరాలకు చేరేలా చూడాలని అన్నారు మరో ముందడుగులో భాగంగా తన జన్మదిన సందర్భంగా 8వ తరగతి విధ్యార్థినీ, విధ్యార్థులకు డిజిటల్ విధ్యాభోధన కార్యక్రంకు సంభందించిన బైజ్యూస్ యాప్‌ద్వారా విధ్యను మరింత ముందడుగుతో డిజిటల్ విదానంతో అందించాలన్న ఉద్దేశంతో మండల వ్యాప్తంగావున్న సుమారు 700 మంది విధ్యార్థులకు 32 వేల విలువచేసే బ్యాబ్‌లు పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. విధ్యార్థులు మాట్లాడుతూ మన సీయం జగన్ అన్న విధ్యార్థులకు చేస్తున్న సేవలను కొనియాడారు థ్యాంక్యూ సీయం జగన్‌మామ అంటూ నినాదాలు చేశారు అనంతరం విధ్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.అనంతరం ముప్పలకుంటలో గడపగడపకు వైసీపి కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు సంక్షేమఫలాలు అందుతున్న తీరుగు అడిగి తెలుసుకొన్నారు గ్రామస మస్యలను గుర్తించారు,అ కార్యక్రమంలో జడ్‌పిటీసి ప్రభావతి,ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి,కన్వినర్ బసవరాజు,జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు,రైతుసంఘం అధ్యడు గోపాల్‌రెడ్డి,పాలబండ్ల చంద్రశేకర్,సర్పంచ్ పూజ,ఎంపిటీసి నాగలక్ష్మీ,సర్పంచ్‌లు ఎంపిటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మంత్రి

ప్రైవేట్ లే ఔట్లు వద్దు.. జగనన్న లే ఔట్లు ముద్దు..

- మధ్యతరగతి ప్రజలందరికీ అందుబాటులోకి జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్
- లాభాపేక్ష లేకుండా చౌక ధరలకే నాణ్యమైన లే ఔట్‌లు
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

పోస్టర్లను విడుదలచేస్తున్న ప్రజా ప్రతినిధులు

అనంతపురం, డిసెంబర్, 26 ప్రభాతవార్త బ్యూరో

ప్రైవేట్ లే ఔట్లు వద్దు జగనన్న లే ఔట్లు ముద్దు అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామ సమీపంలో ఏర్పాటు కానున్న జగనన్న టౌన్షిప్ సంబంధించిన బ్రౌచర్లను అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు, అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. మధ్యతరగతి ప్రజలందరికీ అందుబాటులోకి రాష్ట్ర ప్రభుత్వం జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లు తీసుకొచ్చిందన్నారు. చౌక ధరలకే నాణ్యమైన లే ఔట్లు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మధ్య తరగతి వర్గాల కలలను ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చేస్తున్నారన్నారు. అనంతపురం- హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ (అహుడా) ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ మండలం, కందుకూరు రెవెన్యూ గ్రామ పొలం 235-1ఎ, 235-1బి, 235-2, 235-3, 498-1, 498-2, 499-1, 499-2, 500-1, 500-2, 501-1, 501-2ఎ, 501-2బి, 501-3, 502-1, 502-2, 502-3, 503-1, 503-2, 504-1, 504-3, 504-2 అండ్ 04-4 వరకు గల 79.69 ఎకరాల విస్తీర్ణంలో జగనన్న స్మార్ట్ సిటీ టౌన్ షిప్ (ఎంఐజి లే అవుట్) ఏర్పాటుచేస్తున్నామన్నారు. మధ్య తరగతి ఆదాయ వర్గాల వారి సౌకర్యం కోసం ఎటువంటి ఇబ్బందులుపడకుండా ప్రభుత్వం ప్రతి పాదించిన తక్కువ రేటుతో సొంత ప్లాట్లు ఇస్తుందన్నారు. విశాలమైన రోడ్లు, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ లే ఔట్ ఉందన్నారు. ఈ అవకాశాన్ని మధ్య తరగతి వర్గాల వారు సద్వినియోం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

భూ దందాలో మునిగితేలుతున్న అధికార పార్టీ నాయకులు

- దర్జాగా ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలపై నోరుమెదపరేం ? - సుప్రీం కోర్డు ఉత్తర్వులను బేఖాతరు చేస్తే ఎలా ?
- ప్రజా స్వామ్యంలో ప్రశ్నార్థకంగా మారిన మనుగడ - మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన కందికుంట

కదిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త : అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు భూదందాలో మునిగి తేలుతూ మితిమీరిన అగడాలు సృష్టిస్తున్నా స్థానిక ప్రజాప్రతినిధి ఎందుకు నోరుమెదపడంలేదని మాజీ ఎమ్మెల్యే, కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ధ్వజమెత్తారు. ఈ సందర్భంలో సోమవారం కందికుంట నివాసంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ 206 సర్వేనంబర్‌లో ఉన్న భూమి పక్కాగా ప్రభుత్వానికి చెందిందన్నారు. ఆ స్థలంలో ఎవరికి పట్టాలు మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు. అది ప్రభుత్వ స్థలం అని తెలిసి కొంతమందికి ఇచ్చిన పట్టాలను సైతం తహశీల్దార్, ఆర్డీఓలు రద్దుచేయడం జగిందన్నారు. దీంతో వారు కోర్డును ఆశ్రయించారు. అప్పటి నుండి ఆ స్థలం కోర్డు వ్యవహారంలో పెండింగ్‌లో ఉండడం జరిగిందన్నారు. అయితే అధికార పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు అక్కడ తమ జులం ప్రదర్శించి రాత్రి వేళల్లో కోర్డు వివాదంలో ఉన్న స్థలంలో ఎంత వరకూ సమంజసంతో ప్రజలే తేల్చాలన్నారు. కోర్డు ఉత్తర్వులు సైతం పక్కదోవ పట్టిస్తూ ప్రభుత్వ స్థలాలను ఇలా అన్యాయంగా అక్రమంగా అక్రమిస్తే ఇక్కడ మడికట్టుకుని ఎవరూ కూర్చోలేదని కందికుంట హెచ్చరించారు. మరీ ముఖ్యంగా 206లోని స్థలంలో మున్సిపల్ ప్లానింగ్ అప్రూవల్ లేకుండా కనీసం డోర్ నెంబర్ కూడా మంజూరు కాకుండా కరెంటు సర్వీసుసైతం మంజూరు కాకుండా ఎలా అక్కడ అధికార పార్టీ నాయకుడు కట్టడం కడుతున్నాడో అంతుచిక్కని మిస్ట్రీగా మారిందన్నారు. దీనికి ప్రజా ప్రతినిధి వత్తాసు పలుకుతూ వారిని కాపాడే ప్రయత్నం చేస్తూ ముఖ్యంగా 206లోని ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం చేస్తున్నాడని విమర్శించారు. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నామని అందులో భాగంగానే న్యాయస్థానాన్ని ఆశ్రయించి అధికార పార్టీ భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడుతామని తెలిపారు. సమావేశంలో టిడిపి మైనార్టీ నాయకులు బాబావలి, సనావుల్లా పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట

కమ్యునిస్టు కవాతుతో ఎరుపెక్కిన అనంత

జెండా ఎగురవేస్తున్న సిపిఐ నాయకులు ,ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

నృత్యాలు చేస్తున్న సిపిఐ మహిళా నేతలు

- ఉత్సవంలా సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం
- ప్రజల కోసం దేనికైనా సిద్ధమే అంటున్న ఎర్రసైనికులు
- బిజెపి మతోన్మాదాన్ని, వైసీపీ నిరంకుశత్వాన్ని తరిమి కొడదాం
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్
- జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, డిసెంబర్, 26 ప్రభాతవార్త బ్యూరో

భారత కమ్యునిస్టు పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సోమవారం అనంతలో ఉత్సవంలా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా సమితి ఆధ్వర్య ంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా నగరంలోని టవర్‌క్లాక్ కూడలిలో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సుమారు ఐదు వందల మంది సిపిఐ రెడ్ షర్ట్ వాలెంటీర్లు, ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్‌క్లాక్, సప్తగిరి, గాంధీ బజార్, తిలక్‌రోడ్డు, మీదుగా ఆ పార్ట కార్యాలయం వరకు మేళ తాళాలతో కవాతు నిర్వహించారు. అనంతరం ఏపి మహిళా సమాఖ్య ప్రతిని ధులు నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. భారత కమ్యునిస్టు పార్టీ దేశ రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజా సంక్షేమం కోసం దేనికైనా సిద్ధమేనని కేంద్రంలోని బిజెపి మతోన్మాదాన్ని రాష్ట్రంలోని వైసీపీ నిరంకుశత్వాన్ని తరిమి కొడతామని ఘాటుగా వ్యాఖ్యానించారు. బిజెపి మతోన్మాదాన్ని అధికారంలో నుంచి దింపివేసేందుకు విశాల ఐక్యత ప్రాతిపదికన 2024లో ఆ పార్టీని ఓడించేందుకు అన్ని సెక్యులర్ ప్రజా స్వామ్య పార్టీలను ఏకం చేసేందుకు సిపిఐ ప్రధాన భూమిక పోషిస్తోందని కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, ఎఐటియుసి జాతీయ సమితి సభ్యులు రాజారెడ్డి, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, సిపిఐ కార్దయర్శి సభ్యులు శ్రీరాములు, రామకృష్ణ, కేశవరెడ్డి, లింగమయ్య, నారాయణస్వామి, పద్మావతి, రమణ, రైతు సంఘం జిల్లా కార్దయర్శి చిన్నప్ప యాదవ్; ఎపి గిరిజన సమాఖ్య అధ్యక్షులు రామాంజినేయులు ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఆనంద్, సంతోష్‌కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు కుళ్లాయ్‌స్వామి, చిరంజీవి, విశాలాంధ్ర మాజీ మేనేజర్ ఈశ్వర్‌రెడ్డి, నాయకులు మరిస్వామి, అల్లిపీరా, చిత్ర చేడు రామాంజినేయులు, రజాక్, చాంద్ బాషా, సుందర్ రాజు,మల్లికార్జున, కృష్ణుడు, రాజు, ధనుంజయ, నారప్ప, నీళ్ల పాల రామకృష్ణ, పంచ రామకృష్ణ, రమేష్, మురళీ, మున్నా, వరలక్ష్మి, జానకీ, కుర్దిద బేగం, భాగ్యమ్మ, ఆ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరిపల్లిలో జీవానందరెడ్డికి ఘనంగా స్వాగతం

- సేవాలాల్ ఆలయాన్ని, పామిడమ్మ ఆలయాన్ని సందర్శించిన టిడిపి నేతపిజెఆర్
- ఆలయాల అభివృద్ధికి చేయూతనందిస్తాం.. పిజెఆర్

పెరుమాళ్ల జీవానందరెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్తులు , పెరుమాళ్ల జీవానందరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్, 26 ప్రభాతవార్త బ్యూరో

ఆలయాల అభివృద్ధికి పాటుపడతామని పెరుమాళ్ల జీవానందరెడ్డి గుంతకల్ మండలం కదిరిపల్లి గ్రామంలో ఉన్నటువంటి నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయాన్ని పిజెఆర్ సోషల్ సర్వీస్‌ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు దేశం పార్టీ సీనియర్‌నాయకులు పెరుమాళ్ల జీవానంద రెడ్డి సోమవారం సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు జీవానందరెడ్డిని పూలమాలలు, శాలువా తోసన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జీవానందరెడ్డి మాట్లాడుతూ.. సేవాలాల్ ఆలయాన్ని నూతనంగానిర్మించడం చాలా గొప్ప పుణ్యకార్యమన్నారు. ఇలాంటి ఆలయాలు అన్ని ప్రతి ఒక్కరూ నిర్మించాలన్నారు. హిందూ ధర్మవంలో నడవాలన్నారు. ఆలయ కమిటీ సభ్యులు జీవానందరెడ్డితో మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు అందరూ చందాలు వేసుకుని, సేవాలాల్ ఆలయం పక్కన మారెమ్మ ఆలయం నిర్మించాలని నగదు తక్కువగా ఉన్నందు వల్ల తమ వంతు సహాయం అందించాలని కోరగా జీవానందరెడ్డి స్పందింస్తూ ఆలయ అభివృద్ధికి పిజెఆర్ ట్రస్టు తరుపున తమ వంతు సహాయం చేస్తామని తెలిపారు. జీవానందరెడ్డి సేవా భావానికి స్థానిక గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పామిడిపట్టణంలో ఉన్నటు వంటి పామిడమ్మ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ ఆలయ కమిటీ సభ్యులు జీవానందరెడ్డితో మాట్లాడుతూ.. పురాతనమైన ఆలయం, కూలిపోయే విధంగా ఉందని తమవంతు సహాయం చేసి ఆదుకోవాలనికోరగా జీవానందరెడ్డి ఆలయకళ్యాణ మండపం త్వరలో నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో ఆలయ కమిటీ సభ్యులు జీవానందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోతెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పీజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదలపై కక్షతోనే పించన్లు తొలగింపు

- పించన్ల తొలగింపుపై మునిసిపల్ కార్యాలయం వద్ద నిరసనలు - మాజీ మంత్రి కాలువ

నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి కాలవ టిడిపి శ్రేణులు

రాయదుర్గం, డిసెంబర్ 26 ప్రభాతార్త

రా ష్ట్రంలో సుమారు రెండు లక్షల మంది నిర్భాగ్యుల సామాజిక పెన్షన్లను అన్యాయంగా తొలగించారని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. సోమవారం ఆయన ఫించన్ల తొలగింపుకు నిరసనగా నియోకవర్గంలోని టిడిపి నాయకులతో కలిసి స్థానిక మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిరసన చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సాంకేతిక కారణాలతో పేదల పింఛన్లను రద్దు చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. అధికారులు ప్రతిపాదనల మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారు 20 వేల మంది పింఛన్లకు దూరమవుతురన్నారు. ఒక్క రాయదుర్గం పట్టణంలోనే 683 పింఛన్లను తొలగిస్తున్నారన్నారు. పెన్షన్ల ద్వారా వృద్ధులకు ఆర్థిక సాయం అందించే బృహత్కార్యానికి స్వర్గీయ ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. తరువాత పించన్ సొమ్మును రూ. 200 నుంచి 2వేలకు పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో 45 ఏళ్లకే మహిళలకు ఫించన్ సౌకర్యం కల్పిస్తానని చెప్పి మోసం చేశాడన్నారు. రెండు వేల పింఛన్ ను మూడు వేలు చేస్తానని అవ్వ తాతలకు ద్రోహం చేసిన అపకీర్తి జగన్మోహన్‌రెడ్డికే చెందుతుందన్నారు. ఫించన్ తొలగించే జాబితాలో అత్యంత నిరుపేదలైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలున్నారన్నారు. అలాంటి వారికి ప్రభుత్వ సాయాన్ని తొలగించడం ద్వారా వైసీపీ ప్రభుత్వం లక్షలాధి నిరుపేదల గొంతు కోయ డానికి సిద్ధపడిందన్నారు. తెలుగుదేశం పాలనా కాలం నుండి వస్తోన్న పింఛన్లను నోటిసులు ఇచ్చి తొలగిస్తున్నారని పలువురు కాలవతో ఆవేదన చెందారు. ఫించన్ల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకు తెలుగుదేశం పార్టీ అనేక రూపాల్లో పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. బలహీనుల, నిస్స హాయుల నిర్భాగ్యుల పక్షాన నిలడి జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై తిరుగుబాటు చేస్తామని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు, లాలేప్ప, హనుమంతరెడ్డి, కౌన్సిలర్లు కరురుబ ప్రశాంతి బళ్లారి జ్యోతి, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షులు గాజుల వెంకటేసులు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమీల్‌ఖాన్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లి, అప్పారావు, మరియప్ప, కాలవ సన్నన్న, దానేవేంద్ర, కేపి దొడ్డి నాగరాజు, పై తోట అంజి మురుడి గంగాధర్, గెనిగేరా గోపాల్‌రెడ్డి, బుదూరు తిప్పేస్వామి, కేపి దొడ్డి నాగరాజు సిమెంట్ శీనా, నాయకులు తిప్పేస్వామి, రావుత్ రాజశేఖర్, సుమలత, వై. వెంకటేసులు, కొండాపురం శ్రీనివాసులు, మొండి మల్లికార్జున, యువత రమేష్, అశోక్, బట్టి తిప్పేస్వామి, బాయినేని నవీన్, భజంత్రీ కృష్ణ, దాసరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలించిన పిదపనే పింఛన్ల తొలగింపు

- సంక్రాంతిలోపు షెడ్యూల్ ప్రకారం భూహక్కు పత్రాలు పంపిణీ - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బంసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి: అర్హతనే ప్రామాణికంగా తీసుకొని పింఛన్ అందించాలన్న లక్ష్యంతో అర్హులైన వారికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా పింఛన్ల తొలగింపు జగరకూ డదని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక పింఛన్ల నిబంధనల ప్రకారం జిల్లాలో 8,660 మందికినోటీలు ఇవ్వడం జరిగిందన్నారు. నోటీలసులు అందుకున్న వారు ఆందోళన పడుతున్నట్లు పలు పత్రికలలో ప్రతికూల వార్తలు వస్తున్నాయని, అధికారులు నోటీసులు మాత్రమే ఇచ్చారని, ఏకపక్షంగా పింఛన్లు తొలగించలేదన్నారు. నోటీసులు అందుకున్న లబ్ధిదారుల ఇళ్ళకు సంబంధిత అధికారులు వెళ్ళి పరిశీలన చేసినతరు వాతనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇదేమాదిరిగా గతంలో 10 వేల మందికి నోటీసులు ఇచ్చి పరిశీలన తరువాత 1500 మంది పింఛన్లు మాత్రమే తొలగించారని, ఈ నెల 29లోపు పరిశీలన పూర్తి చేసి వివరాలు వెల్లడించనున్నట్లు తెలియజేశారు.

సంక్రాంతిలోపు జగనన్న భూ హక్కు పత్రాలు పంపిణీ : వచ్చే సంక్రాంతిలోపు రీసర్వే క్రింద ఎంపిక చేసిన 3,486 మిగతా 4 లో

02ATP27_02ATP27.qxd 26-12-2022 PM 10:08 Page 1

ఘనంగా భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ 98వ వార్షికోత్సవం

- జెండాను ఆవిష్కరించిన నాయకులు

సిపిఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

శెట్టూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త : భారత కమ్యునిస్టు పార్టీ 98వ వార్షికోత్సవం పురస్కరించుకుని నాయకులు పంపాపతి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం నియోజకవర్గం కార్యదర్శి బి.నరసింహులు, సిపిఐ జిల్లాకౌన్సిల్ సభ్యులు డి మహాదేవ సిపిఐ మండల కార్యదర్శి జయరాములు, మండల కమిటీ సభ్యులు తిమ్మరాయుడు, మంజు, ఉప్పర శీనప్ప, జింకల శీనప్ప ఆర్ఎంపి డాక్టర్ జయరాములు, కిష్టా అంజినప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ చరిత్ర అంతా పోరాటాలు, త్యాగాలు అని విన్నవించారు. భారత కమ్యునిస్టు పార్టీ 97 సంవత్సరాలు పూర్తి చేసుకుని 98వ సంవత్సరంలోకి అడుగిడటంతో మరొక మూడు సంవత్సరాల్లో శత వార్షికోత్సవం జరుపుకోబోతున్నామన్నారు.

కొల్లాపురమ్మ దేవి ఊరి దేవర మహోత్సవ వేడుకలు

బెలుగుప్ప, డిసెంబర్ 26 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని నక్కలపల్లి గ్రామంలో శ్రీ కొల్లాపురమ్మదేవి ఊరి దేవర మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఆ గ్రామ పెద్దలు పేర్కొన్నారు. సోమవారం రోజున కొల్లాపురమ్మదేవికి గంగపూజ చేసి కొల్లాపురమ్మదేవికి హోమాలు నిర్వహించారు. వచ్చిన భక్తాదులంతా అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన వారికి కూడా ప్రసాదాలు అందించారు. 27వ తారీఖు కూడా కొల్లాపురమ్మదేవికి జంతు బలి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు రామిరెడ్డి, ముత్యాలరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

జడ్పిటిసి కె.మంజునాథ్

శెట్టూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త : మండలంలోని మాకొడికి పంచాయితీలో జరగబోయేటువంటి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్టికార్యక్రమం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్‌పాల్గొనబోతున్నారని, కావున మండలంలోని ప్రతి ఒక్కరూ, ప్రభుత్వ అధికారి, సచివాలయ సిబ్బంది ముఖ్య నాయకులు పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా స్థానిక జడ్పిటిసి కె.మంజునాథ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

భారత కమ్యూనిస్టుపార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం

సిపిఐ జెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ నాయకులు

లేపాక్షి, డిసెంబర్ 26 ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రం లేపాక్షిలో సిపిఐ మండల కార్యదర్శి శివప్ప ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం రాజశేఖర్‌రెడ్డి నగర్, ఐదు కల్లు సదాశివనగర్‌లో సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, మండల కార్యరర్శి శివప్ప సిపిఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ బడుగు, బలహీన వర్గాల కోసమే నిరంతరం ఉద్యమాలు, పోరాటాల్లో భాగమే లేపాక్షిలో రెండు కాలనీలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో బడుగు, బలహీన వర్గాల కోసమే నిరంతరం ఉద్యమ పోరాటాలు కొనసాగుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సదాశివనగర్ కార్యదర్శి మారయ్య, శ్రీనివాసులు, ఆదిలక్ష్మమ్మ, రాజశేఖర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి గౌతమ్‌కుమార్, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు గంగాధర్, ఎఐటియుసి నాయకులు గోవిందు, వెంకటేష్, దలప్ప, పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

ఆరోగ్య శిబిరానికి హాజరైన దృశ్యం

చిలమత్తూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా హిందూపురం నియోజకవర్గం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ధ్యేయమని మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని ఆదేపల్లిలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు సొంత ఖర్చుతో మెరుగైన వైద్యసేవలు అందించాలన్న సంకల్పంతో నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరాలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి రోగికి గుండె సంబందించిన వ్యాధులతో పాటు మిగిలిన వ్యాధులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రజల సమస్యలను ఎప్పటిప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం పట్ల ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసేందుకు నందమూరి బాలకృష్ణ సిద్ధంగా వున్నారన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య రథం వైద్యసిబ్బందిని మైనార్టీ నాయకులు సన్మానించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో దాదాపు వంద మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ నందిషప్ప, నియోజకవర్గం అనుబంధ సంఘాల కో ఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, వాణిజ్య విభాగం పార్లమెంట్ ఉపాధ్యక్షులు జయచంద్ర, మండల ఐటిడిపి కో ఆర్డినేటర్ నాగరాజు, మాజీ ఎంపిటిసి శివ, ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు ఆంజనేయులు, ఆదేపల్లి మాజీ వార్డు మెంబర్ చంద్రశేఖర్, బూత్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, సిటి బాబు, సిటి కిష్టప్ప, నారాయణస్వామి, ఆదినారాయణ, ఎన్‌బికె రామాంజి, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా స్టాఫర్లు ఏర్పాటు

చిలమత్తూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని కొడికొండ చెక్‌పోస్టులో నేషనల్ హైవే రోడ్డుపైన ప్రమాదాలు జరగకుండా స్టాఫర్లు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా రక్షా అకాడమి వారి సహకారతో నాలుగు స్టాఫర్లను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

పద్మశాలి నూతన కార్యవర్గం ఎన్నిక

ఏకగ్రీవంగా ఎన్నికైన పద్మశాలి నూతన కార్యవర్గం

రాయదుర్గం, డిసెంబర్ 26 ప్రభాతవార్త : పట్టణంలోని సోమవారం శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం నందు శ్రీ పద్మశాలి బహుత్తమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగానే సాధారణ కార్యవర్గంతో పాటు యువజన మహిళా నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు అరవ శివప్ప, ధర్మకర్త పలువురి ముకుంద ఉపాధ్యక్షుడు సోమపండు శ్రీరాములు, సిద్దప్ప, పెనుకొండవెంకటేసులు, పోబ్బితిహనుమంతు, కోశాధికారికొంతం రామచంద్రప్ప, ప్రచార కార్యదర్శి భీమనపల్లి గురు రాఘవేందప్రసాద్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జింక వసుంధర, సంఘం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో డైరెక్టర్లను, యూత్ కమిటి మహిళా కమిటి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యువజన నూతన క్యావర్గానికి అధ్యక్షుడు భీమనపల్లి మహేష్, ఉపాధ్యక్షుడు సగ్గా రాము, ప్రధాన కార్యదర్శి పెనుకొండ రఘు, సహాయ కార్యదర్శి వాసే చంద్రశేఖర్ కోశాధికారి సోమ తిప్పేస్వామి, సహాయ కోశాధికారి పోలేపల్లి మల్లికార్జున, ప్రచార కార్యదర్శి చుంచుల అనిల్‌కుమార్‌తోపాటు సభ్యులు మహిళా మండలి నూతన కార్యవర్గం అధ్యక్షురాలు శ్రీరాముల వీణ, గౌరవ అధ్యక్షురాలు గోరంట్ల జ్ఞానేశ్వరి, ఉపాధ్యక్షురాలు పలవురి ఉమ, ప్రధాన కార్యదర్శి భీమనపల్లి విజయలక్ష్మీ, సహాయ కార్యదర్శి నాగవేణి, కాసుల సుమ, కోశాధికారి భీమనపల్లి విజయలక్ష్మీ, సహాయ క్యాదర్శి నాగవేణి, కాసుల సుమ, కోశాధికారి చుంచుల పద్మావతి, సలహా సభ్యురాలు బండారి సునీత, భీమనపల్లి రాధమ్మ, డైరెక్టర్లు మహిళా డైరెక్టర్లను నూతనంగా ఎన్నుకున్నారు.

వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు - ఎస్ఐ

మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసులు

చిలమత్తూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త : వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపుల్లో కులాలు, మతాలు, రాజకీయంగా రెచ్చగొట్టే పోస్టులు పెడితే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందన్నారు. ఇందుకు గ్రూపు అడ్మిన్లు బాధ్యులవుతారన్నారు. అలాంటి పోస్టులు వచ్చిన వెంటనే పోస్టు డిలేట్ చేయాలన్నారు. నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31 రాత్రి రోడ్లపై అల్లరి చేస్తూ గుంపులుగా తిరగరాదన్నారు. చేనేపల్లిలో జరిగే షష్ఠి సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా అనుమానితులు కలిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వాహనాలను పార్కింగ్‌కు కేటాయించిన స్థలంలోనే పార్కింగ్ చేసి స్వామివారిని దర్శించుకోవాలని ఆయన తెలియచేశారు.

ఇదేం ఖర్మతో మన రాష్ట్రానికి పట్టిన పీడను పారద్రోలుదాం

కరపత్రాలు అందచేస్తున్న టిడిపి నాయకులు

చిలమత్తూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త : ఇదేం ఖర్మతో మన రాష్ట్రానికి పట్టిన పీడను పారద్రోలుదామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో ఇదేం ఖర్మ మన రా ష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆదేపల్లి గ్రామంలో సోమవారం ఇంటింటికి వెళ్లి ఏపి ప్రభుత్వ వైఫల్యాలు, ధరల పెంపు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ నందిషప్ప, నియోజకవర్గం అనుబంధ సంఘాల కో ఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, వాణిజ్య విభాగం పార్లమెంట్ ఉపాధ్యక్షులు జయచంద్ర, మండల ఐటిడిపి కో ఆర్డినేటర్ నాగరాజు, మాజీ ఎంపిటిసి శివ, ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు నారాయణస్వామి, ఆంజనేయులు, గంగాధర్, మాజీ వార్డు మెంబర్లు చంద్రశేఖర్, బూత్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, ఆదినారాయణప్ప, నారాయణస్వామి, సిటి బాబు, సిటి కిష్టప్ప, శ్రీనివాసులు, మహిళలు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డబ్బుకోసమే పురోహితుడు హత్య

- పురోహితుడు హత్య కేసును చేదించిన పోలీసులు
- ఎక్కడపడితే అక్కడ చిల్లర పెట్టిన పూజారి ఆ చిల్లర దురాశకు దారి - చివరికి ప్రాణానికి ముప్పు

పురోహితుడి హత్య కేసులో ముగ్గురు అరెస్టును చూపుతున్న డిఎస్పీ హుస్సేన్‌పీరా

మడకశిర టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త : .ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రంగా వెలుగొందుతున్న హేమావతి గ్రామంలో పురోహితం ద్వారా జీవనం చేస్తున్న మహిధర్ శర్మ హత్యకేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. ఈకేసుకు సంబంధించిన వివరాలను డిఎస్పీ హుస్సేన్ పీరా వివరించారు. శశిధర్ శర్మ పురోహిత్యము శాస్త్రములు చెబుతూ గ్రామంలో ఒక్కడే జీవిస్తూఉన్నాడు. చాలా మంది ఇతని వద్ద శాస్త్రములు చెప్పించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేస్తుంటారు. కళ్యాణ్ దుర్గంకు చెందిన మ్యారేజ్ బ్యూరో సురేంద్ర హేమావతి సిద్దేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసి శశిధర్ శర్మకు కలిసి శాస్త్రం చెప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ సందర్భంగా సురేంద్ర శశిధర్ఇంటిలో ఉన్న చిల్లర తదితర వాటిని చూసిన తర్వాత ఇతని ఇంటిలో ధనం బాగా ఉందని దురాలో చన చేసి దొంగలించాలని పథకం పన్నినాడు ఇతనికి పరిచయస్తులైన గంగాధర్ అలియాస్ గణేష్ ద్వారా పరిచయమైన సతీష్‌కుమార్‌తో కలిసి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని శశిధర్ ఇంటికి దొంగతనానికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. నవంబర్ మూడవ తేది ముగ్గురు కలిసి వెళ్లారు. కలిసి వెళ్లారు ఇందులో ఒకరు లోపలికి వెళ్లి శశిధర్‌తో మాట్లాడుతుండగా మరొకరు వెనక నుంచి వచ్చి దొంగలించడానికి ప్రయత్నించిన నేపథ్యంలో శశిధర్ ప్రతిఘటించడంతో ఈ దోపిడికి వచ్చిన ముగ్గురు అతన్ని ముఖంపై కొట్టి అరవకుండా గుడ్డ చుట్టి చంపి అతని ఇంటిలో ఉన్న రెండున్నర లక్షల రూపాయల నగదును బంగారు చైను వెండి బ్రాస్లెట్ తదితర వాటిని తీసుకొని వెళ్లారు. ఈ సంఘటన పోలీసులకు సవాల్‌గా మారింది. బ్రాహ్మణుడు కావడంతో బ్రాహ్మణ సంఘం నేతలు సైతం నేరస్తుల్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడంతో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేసి సిఐ సురేష్‌బాబు అమరాపురం ఎస్సై వెంకటేశ్వర్లు, టవర్‌డంపును పరిశీలించి అందులో ఎక్కువగా మాట్లాడిన రమేష్ ద్వారా ద్వారా హేమావతికి వచ్చిన వాహనాల వివరాలను తెలుసుకుని తద్వారా ఆరోజు రాత్రి వచ్చిన వారిని గుర్తించి దుండగులు ఉపయోగించిన వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుండగుల వద్ద నుంచి లక్ష ఐదు వందల రూపాయల, బంగారు చైను ఒక వెండి బ్రాస్‌లైట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదు, ఈ కేసులో పురోగతి సాధించడానికి కృషి చేసిన సిఐ, ఎస్సైలతోపాటు సిబ్బంది వెంకటేష్ నవీన్, దిలీప్, అన్వేష్ తదితరులను అభినందించారు. వీరి కృషిని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి అవార్డు రివార్డులను అందజేస్తామన్నారు.

సరిహద్దులో జోరుగా వసూళ్లు..

చెక్‌పోస్టు వద్ద ఆగి ఉన్న టిప్పర్లు

బొమ్మనహాళ్, డిసెంబర్ 26 ప్రభాతవార్త : మండల కేంద్రానికి కూతవేటు దూరంలోగల ఆంధ్ర సరిహద్దులో రాయదుర్గం మార్కెట్ యార్డు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో అధికారులు రైతులు పండించిన పంటలను కర్ణాటక మార్కెట్‌కు తరలిస్తుండగా భారీగా రైతుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. మండలంలో తుంగభద్ర ఆయకట్టు కింద సాగు చేస్తున్న వరి, మిరప, వేరుశనగ, పత్తి, మొక్కజొన్న, పంటలకు మండలంలో మార్కెట్ సౌకర్యం లేనందున సమీపంలోని కర్ణాటకలోని బళ్లారి మార్కెట్‌లో అమ్ముడానికి రైతులు తీసుకుపోతుండగా అధికారులు సెస్సు పేరుతో ముక్కుపిండి నిర్భందంగా వసూలు చేయడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అసలే వర్షాల వల్ల అరకొర పంటలతో అల్లాడుతున్న రైతులకు నిర్బంధ వసూళ్ల భారంగా మారాయని, స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ అధికారులు కమర్షియల్ టిప్పర్లు, లారీలు, శాతవాహన ఇస్పాత్‌కు వచ్చే వాహనాలకు సైతం మామూళ్లు వసూలు చేయడంపై డ్రైవర్లు, క్లీనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి వసూళ్ల ఆపేలాచర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఫించన్ల తొలగింపు అన్యాయం

-మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి, టిడిపి నాయకుల నిరసన

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

హిందూపురం, డిసెంబర్ 26 ప్రభాతవార్త : పట్టణంలో అర్హులైన వారి ఫించన్లు తొలగించడం అన్యాయమని సోమవారం భారతీయజనతా పార్టీ నాయకులు మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందచేయగా టిడిపి నాయకులు కమీషనర్ కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో 1235 ఫించన్లు అక్రమంగా తొలగించారని పేదల ప్రభుత్వమని వైకాపా గొప్పలు చెప్పుకోవడం తప్ప వాస్తవంగా అందుకు విరుద్ధమని జనవరి 1వతేదీ నుండి ఫించన్లు పెంచుతున్న నేపథ్యంలో జనవరి 1 నుండి 7వతేదీ వరకు పెన్షన్ వారోత్సవాలు నిర్వహిస్తున్న వైకాపా ప్రభుత్వం అర్హులైన వారి ఫించన్లు తొలగించి వారి కడుపు కొడుతోందన్నారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు ఆదర్శ్‌కుమార్, పార్థసారధి, టిడిపి నాయకులు కొల్లకుంట అంజనప్ప, డిఇ రమేష్, దుర్గానవీన్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి పుష్పయాగం

స్వామివారిని పల్లకిలో ఊరేగిస్తున్న దృశ్యం

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హిందూపురం టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త : గోవిందమాలదారుల భక్తబృందం ఆధ్వర్యంలో సోమవారం శ్రీవారి పుష్పయాగం ఘనంగా జరిగింది. శ్రీపేటా వేంకటరమణస్వామి ఆలయం నుండి మున్సిపల్ కార్యాలయంలోని శ్రీనివాసమందిరం వరకు స్వామివారిని వాహనంలో ఊరేగించారు. అనంతరం మందిరంలో వివిధ రకాల 900 కిలోల పుష్పాలతో పుష్పయాగం నిర్వహించారు. పుష్పాలంకరణలో స్వామివారు దర్శనమిచ్చి కనువిందుచేశారు. పూజల్లో గురుస్వామి మురళీమోహన్, ఎల్ఐసి రవీంద్రుడు, రంగానాయక్, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లోని సమస్యలు పరిష్కరించండి

హిందూపురం టౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పట్టణ వ్యాప్తంగా వున్న బిసి, ఎస్‌సి, ఎస్‌టి వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కడిపేటలోని బిసి వసతి గృహానికి ప్రహరీలేకపోవడంతో పక్కనే వున్న డ్రైనేజి వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. వసతి గృహాల్లో అద్దె భవనాల్లో నిర్వహిస్తుండడం వల్ల విద్యార్థులకు సరైన వసతులు లేవని వసతి గృహాలుకూడా నాడు - నేడు పథకం ద్వారా అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

జిఎం శేఖర్ చేతుల మీదుగా షార్ట్‌ఫిలిమ్ పోస్టర్లు విడుదల

పోస్టర్స్ విడుదల చేస్తున్న జిఎం శేఖర్

గోరంట్ల, డిసెంబర్ 26 ప్రభాతవార్త : కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు జిఎం శేఖర్ చేతులు మీదుగా జిఎం సురేష్ నిర్మాణ సారథ్యంలో జిఎంఎస్ గ్యాలరీ ఫిలిమ్స్ పతాకంపై సందీప్‌చౌహాన్ దర్శకత్వంలో నిర్మిస్తున్న షార్ట్‌ఫిలిమ్ టార్చ్‌బేరర్ పోస్టర్స్‌ను విడుదల చేశారు. స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ వారిలో వున్న నటన అభిలాషకు చైతన్యం కలిగించేలా వారికి సహాయం చేయడానికి నిర్మాత జిఎం సురేష్ ఎంతో కృషి చేస్తున్నారు. ఈ షార్ట్ ఫిలిమ్‌కు కెమెరా ఎడిటింగ్ ప్రదీప్, మ్యూజిక్ అంజి పామిడి, నటీనటులు బాషాఖాద్రి, చిట్టా ఖజేంద్ర, హరీష్, భగవాన్, త్రినాథ్, కాటేపల్లి నరేష్, గంగాధర్, ఈశ్వర్‌రెడ్డి, గౌతమ్, శంకర్, సదా, వెంకటాచలం, మేదర శ్రీనివాసులు, యతీష్, కాచర్ల హరీష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే భూ బాధితులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

-గోరంట్లలో రైతుల ఆందోళన

ఆందోళన చేస్తున్న రైతులు

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల, డిసెంబర్ 26 ప్రభాతవార్త : రైతులను ఇబ్బంది పెట్టేవిధంగా కేంద్రప్రభుత్వం నడుచుకుంటోందని గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణం పనుల కోసం వున్న భూములు లాక్కుంటే ఎలా బతకాలని ఎకరాకు 70 లక్షల నష్టపరిహారం అందించాలని అలా కానీ పక్షంలో భూమికి బదులు మండలంలో ఎక్కడైనా సాగుభూమిని కుటాయించాలని గోరంట్ల మండలంలోని భూములు తీసుకుంటున్న రైతులు సోమవారం గోరంట్ల - కదిరి రహదారిలోని జీనంవాండ్లపల్లి వద్ద పెద్దఎత్తున రోడ్డుపై బైటాయించి ధర్నా చేపట్టారు. దీంతో రెండు గంటల పాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న కేంద్ర సెన్సార్‌బోర్డు మెంబర్ జిఎం శేఖర్, తహశీల్దార్ రంగనాయకుల, ఎస్ఐ ఇక్బాల్‌బాషా, ఎఎస్ఐ ధనుంజయరెడ్డి, తదితరులు అక్కడికి చేరుకుని రైతులతో చర్చించారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వచ్చి నష్టపరిహారం ప్రకటించాలని ఈ ప్రాంతంలో దాదాపు ఎకరా ధర కోటి రూపాయలు పలుకుతోందని కేంద్ర ప్రభుత్వం తక్కువ నష్టపరిహారం ఇస్తే తాము తమ పిల్లలు తీవ్రంగా నష్టపోయి భవిష్యత్తులో ఇబ్బందులకు గురవుతామని మాకు ఆత్మహత్యలే గతి అంటూ మంచి సాగుభూమి లాక్కుని మాకు అన్యాయం చేయరాదన్నారు. ఈ విషయంపై జిఎం శేఖర్ మాట్లాడుతూ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వంద ఎకరాలకు పైగా తీసుకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారని వెంటనే కేంద్ర సహాయ మంత్రి నితిన్‌గడ్కరి దృష్టికి తీసుకెళ్లి తప్పనిసరిగా రైతులకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని ఆయన హామి ఇచ్చారు. తహశీల్దార్ రంగనాయకులు మాట్లాడుతూ ఎలాంటి నష్టపరిహారం ప్రకటంచలేదని ఇంకా గ్రామసభలు నిర్వహించి రైతుల కోరిక మేరకు వారు ఒప్పుకుంటునే ధరలు ప్రకటిస్తారని ఎవరు ఎలాంటి అపోహలకు గురికావద్దన్నారు. రైతుల డిమాండ్లను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామి ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్య క్రమంలో రైతులు భయపరెడ్డి, శ్రీవాసులు, లక్ష్మినారాయణ, చలపతి, జయచంద్రారెడ్డి, ఆచారి, గంగాధర్, రామప్ప, గంగులపప, నరేంద్రరెడ్డి, సాయి, బయపరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మహిళా రైతులు పాల్గొన్నారు. బిజెపి నాయకులు బొట్టు శ్రీనివాసులు, ఖజేంద్ర, వెంకటాచలం, నరేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

జిఎం శేఖర్‌ను కలిసిన రైల్వేలైన్ భూబాధిత రైతులు

జిఎం శేఖర్‌తో సమస్యలు తెలుపుతున్న రైతులు

గోరంట్ల, డిసెంబర్ 26 ప్రభాతవార్త : మలుగూరు నుండి పాలసముద్రం వరకు రైల్వేలైన్ ఏర్పాటు కోసం భూసేకరణ జరుగుతోంది. ఈ రైల్వేలైన్ వల్ల భూములు కోల్పోతున్న రైతులు సోమవారం కేంద్ర సెన్సార్‌బోర్డు మెంబర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు జిఎం శేఖర్‌ను కలిసి తమ సమస్య విన్నవించారు. ఈ రైల్వేలైన్ ద్వారా జీవనాధారం కోల్పోతామని అదేవిధంగా చాలా నష్టపోతామని తెలిపారు. ఇదివరకే నాసన్ మరియు బెల్ కంపెనీలకు విద్యుత్‌లైన్ కోసం భూములు ఎన్నో కోల్పోయామని వున్నటువంటి ఎకరా భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని ఇప్పుడు రైల్వేలైన్ ఏర్పాటుచేయడం వల్ల మా జీవనాధారం కోల్పోతామని అందువల్ల రైల్వేలైన్ వేరే అలైన్‌మెంట్‌కు మార్చుకోవాలని ఈ విషయాన్ని రైల్వే మంత్రికి మీద్వారా చేరుస్తారని జిఎం శేఖర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కోల్పోతున్న భూములను పరిశీలిస్తానన్నారు. ఈ విష

03ATP26_03ATP26.qxd 26-12-2022 PM 11:11 Page 1

.ఫుడ్ పాయిజన్ ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

- కేజీబివిల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జిసిడిఓ రెబేకాని సస్పెండ్ చేయాలి

- ఐక్య విద్యార్థి సంఘాలు, ఎస్సీ, ఎస్టీ జేఏసి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా, నిరసన

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

.శింగనమల కెజిబివిలు 2 పాయిజన్ ఘటనలకు కారకులైన వారికి కఠిన చర్యలు తీసుకోవాలని, కెజిబివిల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జిసిడిఓని వెం టనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఐక్య విద్యార్థి సంఘాలు ఎస్సీ, ఎస్టీ జేఏసి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ఎదుట ధర్నా, నిరసన వేరువేరు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి అధ్యక్షులు సాకే హరి, ఎ స్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్, ఎఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి, బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్యాదవ్, విఎస్ఐవి రాష్ట్ర ప్రధాన కార్డయర్శి వినోద్కుమార్, ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి అబ్దుల్ ఆలం, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, పిడిఎస్యు నగర అధ్యక్షులు శంకర్, ఎస్టిఎస్సి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, మాల మహానాడు జై ఓబుల్రాజు, ఆర్సిసిరాష్ట్ర అధ్యక్షులు శివానంద, ఎమ్మార్పిఎస్ నగర అధ్యక్షులు రామాంజి, అనంత హక్కులు రాహుల్, జిల్లాఉపాధ్యక్షులు ప్రతిభా భారతి, నాయకులు రామాంజి, సతీష్ పిడిఎస్యు నగర అధ్యక్షులు శంకర్ శివకుమార్; నందకిషోర్, రజక సంఘం శ్రీనివాసులు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో 62 కెజిబివి పాఠశాలలు ఉన్నాయని వీటిలో కనీసం సౌకర్యాలు, మౌలిక వసతులు కూడా లేకపోవడంతో విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అందుకు కారణమై నటువం టి ప్రభుత్వం వెంటనే తన విధానాల్ని మార్పు చేసుకోవాలన్నారు. అదే వి ధంగా

గ్రీవెన్స్లో జెసికి అర్జీ ఇస్తున్న నాయకులు

కలెక్టరేట్ఎదుట నిరసన తెలియజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కెజిబివిలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ఇటీవల గ్రీవెన్స్లో జిల్లాకలెక్టర్కి విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేయగా విచారణ చేయాలని డిఈ ఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కానీ ఇంత వరకు ఇలాంటి విచారణ చేయలేదన్నారు. కనీసం ఇప్పటికైనా విచారణచేసి జిసిడిఓని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాలు, విద్యార్థులను, తల్లిదండ్రులను కలుపుకుని దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మహేష్, సూర్య, కిరణ్, వినోద్, శంకర్, అర్జున్, ఆదర్శ్, చంద్రకాంత్, ఎం.అశోక్, దిలీప్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతిభా భారతి నాయకులు రామాంజి, సతీష్, పిడిఎస్యు నగర అధ్యక్షులు శంకర్, శివకుమార్; నందకిషోర్, రజక సంఘం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయులకు సంవత్సరాలుగా డిఏ పెండింగ్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంవత్సరాలుగా డిఏ పెండింగ్లో ఉందని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొన్నారు. 150 నెలలుగా డిఏ అరి యర్స్ పెండింగ్, ఉపాధ్యాయులు దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ లోన్లు సంవత్సర కాలంగా పెండింగ్, మెడికల్ రీయెంబర్స్ మెంట్ బిల్స్ సంవత్సరాల తర బడి పెండింగ్, ఏపిజిఎల్ ఐసి లోన్స్ పెండింగ్, సిపిఎస్ ఉద్యోగుల మ్యాచింగ్ గ్రాంట్ పెండింగ్, ఉద్యోగ ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెండింగ్, ఉపాధ్యాయులు సంపాదిత లీవులు సంవత్సర కాలంగా పెండింగ్; వారంలో రద్దు చేస్తాన్న సిపిఎస్ 3 సంవత్సరాలుగా పెండింగ్, ఇలా చెప్పుకుంటూ పోతే వేలాది కోట్లరూ పాయలు బకాయి పడ్డ ప్రభుత్వం సుమారు 3 సంవత్సరాలుగా పెండింగ్ లోపెట్టడంతో ఉపాధ్యా యుల కుటుంబాల్లో కుమార్తెల పెళ్లిళ్లు ఆగిపోయాయని రిటైర్డ్ ఉద్యోగుల ఆపరేషన్లు వాయిదాపడుతున్నాయని అనేక ఉద్యమ కార్యచర ణల ద్వారా ప్రభుత్వం దృష్టికి తెచ్చినా సమస్య పరిష్కరించకపోవడం, ప్రతి న ఎలా ఒకటో తారీకు జీతం పెన్షన్ ఇవ్వడం లేదని, అశాస్త్రియ సిపిఎస్ రద్దు చేయకుండా జిపిఎస్ అనే కొత్త సమస్యను సృష్టిస్తున్న దని, మరోవైపు నూతనజాతీయ విద్యా విధానం ముసుగులో వేలా ది ఉపాధ్యాయ పోస్టులు రద్దు చేస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు భర్తీ లేకుండా చేస్తున్నార న్నారు. అసంబద్ధ బదిలీ ఉత్తర్వు లతో ఉపాధ్యాయుల మధ్య వైశమ్యాలు సృష్టిస్తుంది. పై సమస్య సత్వర పరిష్కారానికి ఎపిటిఎఫ్ 1938 రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ఝధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు జి.రవీంద్ర, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, నాయకులు పివి.ప్రసాద్, విశ్వనాథ్, వెంకటరెడ్డి, రఫి, వెంకటసుబ్బయ్య, శ్రీనివాస నా యక్, బహేస్వర, నాగరాజు, నాగార్జున, రమేష్రెడ్డి, కెటి రంగాప్రసాద్, ఫకృద్దీన్షమీ, మల్లి నాథ్, జిల్లా రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ఘనంగా నేషనల్ కన్స్యూమర్డే వేడుకలు

అనంతపురం, డిసెంబర్, 26 ప్రభాతవార్త బ్యూరో

జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం డిసెంబర్ 24న విజయవాడలో జరిగిన వేడుకలు నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఏపి స్టేట్ కన్స్యూమర్ కోర్టు మెంబర్సూర్య భాస్కరం, సినీ నటుడు గౌతమ్రాజు, మూడు సార్లు గిన్నిస్ బుక్రికార్డు సాధించిన గాయకుడు రచయిత గజల్ శ్రీనివాస్, నేషనల్ కోర్ కమిటీ చైర్మన్ రావు లక్ష్మణస్వామి, సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్, నేషనల్ చీఫ్ లీగల్ అండ్వైజర్ జిల్లా దొరబాబు, నేషనల్ వైస్ చైర్మన్ లక్ష్మిపతి, ఏపి స్టేట్ చైర్మన్ బల్ల శ్రీనివాసు,నేషనల్ మీడియా వింగ్ చైర్మన్ కమల్కుమార్, సౌత్ ఇండియా చైర్ పర్సన్ కుసుమ కుమారిలు విచ్చేసినారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యక్తులు కన్స్యూమర్ చట్టంపై సభ్యులకు అవగాహన కల్పించారు. చైర్మన్నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మనం కొనే చాలా వస్తువులకు రక్షిదులు ఉండవు, ఒకవేళ ఉన్నా మనం వాటిని అలా చూసి ఇలా పడేస్తాం. అయితే ఈ చిన్న కాగితం ముక్క చాలా పవర్ఫుల్ అన్న విషయంచాలా మందికి తెలియదు. ఓ వినియోగదారుగా మీ హక్కులను రక్షించే శక్తి ఈ రక్షిదులకు ఉంటుంది. వస్తువులను కొని ఇంటికెళ్లి చూసుకునే సరికి అది నకిలీది అని తేలినా ఏమి చేయలేని పరిస్థితి మనలో చాలామందిది. సాధారణంగా డబ్బులు ఇచ్చి పొందే సేవ లేదా వస్తువులో ఎలాంటి లోపం లేకుండా పొందే హక్కు వినియోగదారులకు ఉంటుంది అని వినియోగదారులకు శారికి ఉన్న హక్కులపై అవగాహన చాలా తక్కువ. మార్కెట్ విస్తరణ పెరిగింది. దాదాపు అన్ని నిత్యావసర వస్తువులను, సేవలను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మోసాలు జరిగిన సందర్భాల్లో వినియోగదారులు న్యాయ పోరాటం చేసి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. ఇది జరగాలంటే అసలు వాళ్ల హక్కులపై అవగాఆహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఇది కార్యక్రమానికి ఆరు రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది సంస్థ ముఖ్య సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్సిఆర్సి సంస్థకు విశేష కృషి చేసిన సంస్థ సభ్యులకు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరగడానికి విశేష కృషి చేసిన సంస్థ సభ్యులు శ్రీనివాస్కుమార్ (వాసు) వైజాగ్, కమల్కుమార్ (వైజాక్), బల్లా శ్రీనివాస్ (వైజాగ్), అవినాష్ (వైజాగ్), లక్ష్మినాయుడు (విజయవాడ), సురేష్ (విజయవాడ)లకు చైర్మన్ నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాక్యతలు సురేష్, కిరణ్మయి, వాక్చాతుర్యంతో సభను ఆకట్టుకున్నారు.

నేషనల్ కన్స్యూమర్డే వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు 95 పిటీషన్లు

అనంతపురం క్రైం, డిసెంబర్ 26 ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 96 పిటీషన్లు స్వీకరిం చారు. జిల్లా ఎస్పీ పక్కీరప్ప ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు పిటీషనర్ల బాధలు, సమస్యలను సమగ్రంగా విన్నారు. పిటీషనర్ల సమస్యలకు సత్వరం పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఇలా జిల్లా నలుమూలల నుంచి విచ్చే శారు. కుటుంబ కలహాలు, భర్త అత్తారింటి వేదింపులు, రస్తా వివాదాలు, ఉద్యోగ మోసాలు, సైబర్మోసాలు, భూ వివాదాలు, ఇలా తమకున్న సమ స్యలను అదనపు ఎస్పీ ముందు స్వేచ్ఛగా విన్నారు. పోలీసు పరిధిలో చట్టప రంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని అదనపు ఎస్పీ సంబంధిత పోలీసు అధికా రులతో ఫోన్లో మాట్లాడారు. దేవా చారిట బుల్ ట్రస్టు సహకారంతో పిటీషన్లు, వారి వెంట వచ్చిన వారికి ఉచితంగా భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రంలో దిశ డిఎస్పి ఆర్ల శ్రీనివాసులు తది తరులు పాల్గొన్నారు.

అర్జీలను స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు

శింగనమల కెజిబివి హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంపై కలెక్టరేట్ ముట్టడి - టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని శింగనమల మండలంలోని ప్రభుత్వ కెజిబివి పాఠశాల హాస్టల్లో దాదాపు 253 మంది విద్యార్థులు ఉండగా ఒకే నెలలో రెండు సార్లు హాస్టల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ మొదటి సారి 80 మంది విద్యార్థులకు అవ్వడం, 20 రోజులకే రెండో దఫా 40 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అవ్వడం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నాణ్య మైన భోజన వసతి కల్పించడంలో పూర్తిగా విఫలమై అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకుని పర్యవేక్షణ అధికారులు కూడా పట్టించుకోకుండా విద్యార్థుల ఆరోగ్య సమస్యలు పట్ల కారకులు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరుశురాం, జిల్లా అధ్యక్షులు గుత్తా ధనుంజయ, రాష్ట్ర నాయకులు లక్ష్మి నరసింహా, జిల్లా కార్యదర్శి శివ తదితరులు పాల్గొ న్నారు.

మాట్లాడుతున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

సిపిఐ వార్షికోత్సవం సందర్భంగా కార్యకర్తల కవాతు

శింగనమల, డిసెంబర్ 26 ప్రభాతవార్త

సిపిఐ 98వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో సోమవారం ఎర్ర కవాతు నిర్వహించినట్లు సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ చెన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. నిత్యం ప్రజా సేవే లక్ష్యంగా పేదల గుండెల్లో మనసు దోచుకున్న పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. డిగ్రీ కాలేజీ మైదానం నుంచి టవర్క్లాక్ వరకు తాడిపత్రి బస్టాండ్మీదుగా సిపిఐ కార్యాలయం వరకు వాలెంటీర్లతో కవాతు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు మధు యాదవ్, ఓబులపతి, నేసే మధు, నాగభయన్న, నారాయణ స్వామి, చంద్రశేఖర్రెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కవాతు చేస్తున్న సీపీఐ నాయకులు

వ్యవసాయ బోర్లకు మీటర్లు....రైతుల మెడకు ఉరితాళ్లు

అనంతపురం, డిసెంబర్, 26 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు పిలుపు మేరకు రైతుల బోర్లకు మీటర్లు.. రైతుల మెడకు ఉరితాళ్లు కార్యక్రమాన్ని సోమవారం రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు శ్రీమరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో అనం తపురం జిల్లా తెలుగు రైతు అధ్యక్ష, కార్యదర్శిళు జిల్లా తెలుగు రైతు పార్లమెంట్ కమిటీ సభ్యులు అసెంబ్లీ కమిటీ సభ్యులు, తెలుగు రైతు స్టేట్ కమిటీ సభ్యులు, రైతులు ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం విద్యుత్ ఎస్ఇ ఆఫీస్ దగ్గర వ్యవసాయ బోర్లకు మీటర్లు అంశం మీద నిరసన తెలియజేస్తూ ఎస్ఈకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎస్ఈతో మాట్లాడుతూ.. మీటర్ల విషయ ంలోరైతులు చాలా ఇబ్బందులు పడతారని ఉపసంహరించుకుని రైతాంగాన్ని కాపాడాలని రైతులు ఆత్మహత్యలు జరగకుండా చూడాలని ఈ తుగ్లక్రెడ్డికి ఉప సంహరించుకునే బుద్ధి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు ఎం హెచ్ లక్ష్మినారాయణరెడ్డి, ప్రధాన కార్డయర్శి యుగంధర్, స్టేట్ తెలుగు రైతు కార్యదర్శిలు, వెంకటేష్ నాయుడు, బొల్లు శ్రీనివాసరెడ్డి, ఓబుళనాయుడు, అనంతపురం పార్లమెంట్ తెలుగు రైతు సభ్యులు అనంత చౌదరి, సాయి మోహన్, శివారెడ్డి, లక్షుమ పల్లి రవి, రాప్తాడు కురుగుంట నారాయణస్వా మి, తెలుగు దేశం నాయకులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్ఈకి వినతిపత్రం ఇస్తున్న తెలుగు రైతులు

రికవరీ ఫోన్లు అందజేసిన అనంతపురం జిల్లా పోలీసులు

అనంతపురం క్రైం, డిసెంబర్, 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసులు ఈ వారంరోజుల్లో రికవరీ చేసి జిల్లా ఎస్పీ జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు సోమవారం అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు 118 మొబైల్ ఫన్లు అందజేశారు. జిల్లాఎస్పీ ఇప్పటి వరకు మొత్తం రికవరీ చేసిన ఫోన్లు 4,260, ఇప్పటి వరకు రికవరీ చేసి బాధితు లకు అందజేసిన మొబైల్ ఫోన్లు విలువ సుమారు రూ.6.82 కోట్లు ఉంటు ంది. ప్రతి వారం తరహా ఈరోజు మొబైల్ ఫోన్లను అందుకున్న ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీతోపాటు టెక్నికల్ విభాగం ఎస్సై ఠాకర్ యాదవ్, సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి రికవరీ చేసిన మొబైల్ఫోన్లను అందుకునేందుకు వచ్చిన బాధిత ప్రజలు పాల్గొన్నారు.

రికవరీ ఫోన్లను అందజేస్తున్న పోలీసులు

నేటి నుంచి శాశ్వత భూ హక్కు.. శాశ్వత భూ రక్ష

శింగనమల, డిసెంబర్ 26 ప్రభాతవార్త

నేటి నుంచి మండలంలో జగనన్న శాశ్వత భూ హక్కుపథకం.. భూ రక్ష పథకాన్ని ప్రారంభిస్తున్న ట్లు తహశీల్దారు ఈశ్వరమ్మ పేర్కొన్నారు. సోమవారం ఆమె పత్రికా ప్రకటన విడుదలచేస్తూ తొలుత మండల పరిధిలోని నిదనవాడ, చెన్నవరం గ్రామా ల్లో మంగళవా రం నుంచి రీ సర్వే ప్రక్రియ ప్రారం భం అవుతుందని, ఇందుకుగాను ఆరు సర్వే బృందాలు, ఆయా రైతులు భూ యజమానులతో కలిసి క్షేత్రాల వారీగా సర్వే చేసి వచ్చిన సమస్యలను పరిష్కరి స్తారన్నారు. అందువల్ల భూముల సర్వే సమయంలో సర్వే అధికారుల, సిబ్బందికి భూ యజమానులు సహకరించాలన్నారు.

తహశీల్దారు ఈశ్వరమ్మ

బి.కె.సముద్రం లో సిపిఐ 98వ వార్షికోత్సవాలు

బుక్కరాయసముద్రం డిశంబర్ 26 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని సిపిఐ కాలనిల్లో సోమవారం మండల కార్యదర్శి మర్రిస్వామి ఆధ్వర్యంలో సిపిఐ 98వ వార్షికోత్సవాలు అత్యంత గణంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగ సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి పాల్గొని జెండా ఆవిష్కరణచేశారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు వైసిపి అదికారంలోకి వచ్చిన తరువాత సామాన్యప్రజలకు బతుకు భారమైయింది. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుచున్నాయి, రైతుల పరిస్థితి మరింత దారుణం పం డించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు ఉన్న పంటలను అధిక వర్షాలతో పూర్తిగ దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైయిందన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి ఇంటిస్థ లాలు కేటాయించి ఇండ్లు కట్టిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇపుడు మాటమార్చి ఇండ్లు మీరేకట్టుకోవాలి లేదంటే మీకు ఇచ్చిన పట్టాలను రద్దు చేస్తామన్నారు. ఇప్పటికైన అదికారులు ఆలోచించి రైతులు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ప్రభుత్వన్ని కోర డమైనది. ఈ కార్యక్రమంలో మం డల కార్యదర్శి మర్రిస్వామి, రైతుసంఘం నాయకులు రాము, సిపిఐ నాయకులు వెంకట్, హరిక్రిష్ణ,కర్ణ,తిప్పేస్వామి, శ్రీనివాస్రావు, తిరుపతయ్యలు పాల్గొన్నారు.

సిపిఐ జెండాను ఆవిష్కరిస్తున్న సిపిఐ నాయకులు

వంగవీటి మోహన్ రంగాకు నివాళులు అర్పించిన దండు శ్రీనివాసులు

శింగనమల, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ప్రజా నాయకుడు కీ.శే.వంగవీటి మోహన్ రంగ వర్ధంతి సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గాఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం తన జీవితాంతం పోరాడి ప్రాణాలు అర్పించిన వంగ వీటి మోహన్ రంగ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహానీ యుడుని స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపినేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఎం.ఆదినారాయణ, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురాం, బిసి సెల్ బండి పరశురామ్, బెస్తనారాయణస్వామి, బి.నాగేంద్ర, దండు రాజు, రంగస్వామి, దండు సతీష్ రాయల్, వడ్డే పవన్, జంగం శెట్టి నవీన్, దండు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి మోహన రంగాకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

శింగనమల, డిసెంబర్ 26 ప్రభాతవార్త

భారత కమ్యునిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం శింగనమల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి త రిమెల రామాంజినేయులు ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాడు బ్రిటీష్ పాలకుల నిర్బంధ కాండకు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబర్ 26న కాన్పూర్ ఉత్తర ప్రదేశ్ గడ్డపై సిపిఐ ఆవిర్భవి ంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తరిమెల సర్పంచు బి.ఓబులేసు, రైతు గోవర్దన్రెడ్డి, లక్ష్మి రంగయ్య, స్వర్ణాగప్ప, శ్రీనివాసులు, ఓబిరెడ్డి, మసూద్వలి, దైవత్వం, చికెన్ మహబూబ్ బాషా, రాజశేఖర్, దుబ్బన్న, ఉల్లికల్లు ఆదినారాయణ, కొరివిపల్లి పెద్దన్న, ముని రంగప్ప, నిదనవాడ నాగరాజు, పెద్ద మునెప్ప, ఆదినారా యణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ నేతలు

బటన్రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

గార్లదిన్నె, డిసెంబర్ 26 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామం తరిమెల రోడ్డులో తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మన రాష్ట్రా నికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని శిం గనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశ వరెడ్డి ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ నాయకులు గ్రామంలో సమస్యలు తెలుసుకుంటూ ప్రజా సమస్యలు పరిష్కరించలేని బటన్రెడ్డి ప్ర బుత్వాన్ని సాగనంపాలని బడుగు బల హీన వర్గాల ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపాలంటే తెలుగు దేశం ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునా యుడుని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకో వడమే ప్రతి ఒక్కరి ద్యేయమని ప్రభుత్వం ఏర్పడిన ప్పణ నుంచి నేటి వరకు నిత్యవసర సరుకులు ఆకాశాన్నంటే విధంగా పెరిగిపోతుండటంతో పేదవారి బతుకు జీవించాలంటే దుర్భరమైన పరిస్థితు లు ఏర్పడుతున్నాయని కుల వృత్తుల వారికి భవన నిర్మాణ కార్మికులకు పనులు లేక కుటుంబాలు పస్తు లండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు, పాతకల్లూరు తిరుపాల్ ఎస్సీ ఎంపిపి నాగరాజు, టిఎన్టి యుసి అధికార ప్రతినిధి బావయ్య, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీనాథ్, సుధాకర్రెడ్డి, ఐటిడిపి కణంపల్లి హరిప్రసా ద్రెడ్డి, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు ప్రవీణ్కుమార్గౌడ్, ఆనంద్, ముని శేఖర్, క్లస్టర్ అంజి, దాబా జగదీష్, పాలడెయిరీ అశోక్, హోటల్గౌస్, ఇల్లూరు సుంక, ఎస్సీ సెల్ అధ్య క్షులు వెంకటేష్, ఐటిడిపి శ్రీధర్ నాయుడు, గ్రామ కమిటీ నాగేంద్ర, రామాంజి, ఎగువపల్లిరామచంద్ర, ముంటిమడుగు కొత్తపల్లి గంగాధర్, తెలుగు దేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి నేతలు

ఘనంగా అయ్యప్ప పడిపూజ

అనంతపురం రూరల్, డిసెంబర్26ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్ నగర్లో నివాసం ఉన్న అమర్నాథ్రెడ్డి ఇంటిలో అయ్యప్ప స్వాములు కీషోర్ కుమార్ వర్మ శాస్త్రి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పూజ కార్యక్రమంను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి మండల యూత్ కన్వీనర్ కె.శ్రీనివాసులు అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరుముడి సమయం దగ్గర పడడంతో ఇంటిలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో భజనాలు చేయడం జరిగిందన్నారు. అనంతరం పూజకు వచ్చిన అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం చేపటడడం జరిగిం ద న్నారు. ఈ పూజ కార్యక్రమంలో సాయి, సూరి, కృష్ణ, మంజునాథ్,అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు.

అయ్యప్ప పూజ నిర్వహిస్తాన్న స్వాములు

ఎరువుల షాపులను తనిఖీ చేసిన అధికారులు

అనంతపురం రూరల్, డిసెంబర్26ప్రభాతవార్త:

అనంత నగంలొని ఎరువు లు, ఫర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి చంద్రా నాయ క్,మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటే శ్వరప్రసాద్, బాలు నాయక్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని హోల్ సేల్ ఎరువు షాపు అయిన సిరిగుప్ప ఏజెన్సీ మరియు శ్రీసుబ్రమణేశ్వర ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి ఎరువుల నిల్వ,లావాదీ వాలను పరిశీలించడం జరిగిందన్నారు. రైతులకు అవసరమైన ప్రతి ఎరువులను అందుబాటులో ఉంచి వాటీని ఎం ఆర్పి రేట్లకే అమ్మకాలు చేపట్టాలని డీలర్లుకు సూచించడం జరిగిందన్నారు. రైతులకు ఎరువుల కృత్రిమ కోరత సృష్టిస్తే అటువంటి ఏజెన్సీలపై చర్యలు తీసుకో వడమే కాకుండా లైసన్స్లు రద్దు చేయడం జరుగుతుందన్నారు.

ఎరువుల బస్తాలను పరిశీలిస్తున్న అధికార

04ATP26_04ATP26.qxd 26-12-2022 PM 11:05 Page 1

విద్యార్థుల దరిచేరిన డిజిటల్ విద్య

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాపు

ఎమ్మెల్యే కాపును సన్మానిస్తున్న నాయకులు

డి.హిరేహాళ్ డిసెంబరు 26 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల చెంతకు సాంకేతిక పరిజ్ఞానం దరిచేరి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో మన రాష్ట్ర సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థులకు ట్యాబులు మంజూరు చేయడం జరిగిందని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన డి. హిరేహాళ్ మండలంలోని 16 ప్రాథమికోన్నత, ఉన్నత, పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ ఛైర్మెన్ తొండ వెంటేశులు ఆధ్వర్యంలో 215 మంది విద్యార్థులకు కెజీబీవీ విద్యార్థి నిలు 40 మందికి, జ్యోతిబా పూలే విద్యార్థులు 40 మందికి ట్యాబ్‌లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ సిఎం తన ఆలోచనలన్నీ పేదల అభివృద్ధిపైనే సారించారని పేద విద్యార్థులకు డిజిటల్ విద్య అందేలా చేస్తే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు పడుతాయన్న సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ ట్యాబ్‌లు ఉపయోగంలోకి తెచ్చి విద్యార్థులకు అసరమైన సాంకేతిక పరమైన పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిచేలా మీవంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కాపును ఆ పార్టీ నాయకులు మండల సన్మానించారు. పరిధిలోని ఓబుళాపురం లో 42, హొసగుడ్డం 17, కాదాలూరు 22, కల్యం 45, నాగలాపురం 38, సోమలాపురం 93, హెచ్.సిద్దా పురం52, మడేనహళ్ళి 37, పులకుర్తి 30, గొడిసెలపల్లి 81, ఎం.హను మాపురం 21, మురడి 80 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే కాపు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు సుబ్రమణ్యప్రసాద్, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, ఎంఈఓ తిమ్మప్ప, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, ఎంపీపీ మల్లాపురం, పవిత్ర, వైకాపా మండల కన్వీనర్ హోన్నూరుస్వామి, సర్పంచులు లక్ష్మి, శ్రీనివా సులురెడ్డి, మల్లికార్జున, పరమేశ్వరప్ప, హనుమంతరెడ్డి, ఆ పార్టీ నాయకులు సింగాడి జగదీష్, నాగయ్య, ఖాశీంపీర, వండ్రప్ప తదితరులు పాల్గొన్నారు.

తేదేపాలో ఆగని వర్గపోరు.. గెలుపు ఎవరిది - మాజీ ఎమ్మెల్యే.. వర్సెస్ మాజీ ఎమ్మెల్సీ

తేదేపా ఇన్‌చార్జ్ ఈరన్న

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, డిసెంబర్, 26 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం రాజకీయాల్లో ఎన్నడూ లేని విధంగా ఈ సారి రాజకీయాలు వేడెక్కాయి. ఇటు అధికార పక్షం అటు ప్రతిపక్షంలో గ్రూపు రాజకీయాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి గతంలో మడకశిరలో ఏ ఎమ్మెల్యే చవిచూడని అసమ్మతిని మూటగట్టుకున్నారు. ఇదిలా ఉండగా తెలుగు దేశం పార్టీలో గతంలో లేని విధంగా గ్రూపు రాజకీయాలతో తెలుగు తమ్ముళ్లు అయోమయ స్థితిలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ చేపడుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎంఎల్ఎ ఈరన్న విడివిడిగా నిర్వహిస్తూ తేదేపా శ్రేణులను అయోమయానికి గురి చేస్తున్నారు. ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితుల్లో డీ అంటే ఢీ అంటూ స్థానిక సమస్యలపై అధికార పక్ష ఎమ్మెల్యేలను తెలుగు దేశం పార్టీ నాయకులు నిలదీస్తున్నారు. కానీ మడకశిరలో మాత్రం స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి ఎన్ని అవినీతి ఆరోపణలుఎదుర్కొంటున్న తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ ఈరన్న మాత్రం ఒక్కమాట కూడా అనకపోవడంతో తెలుగు దేశం పార్టీ శ్రేణులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇటువైపు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాత్రం ఎమ్మెల్యే తిప్పేస్వామి అవినీతిని ప్రశ్నిస్తూ ఒంటరి పోరాటం చేస్తూ తెలుగు తమ్ముళ్లకు బాసటగా నిలు స్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పోరాటం చూసి అధికార పక్షం వైసీపీలోని అసమ్మతి వర్గం కూడా ఎమ్మెల్యేని బహిరంగంగా విమ ర్శించేందుకు ముందుకు వస్తున్నారు. ఇటీవల జరిగిన వైకాపా విస్తృతస్థాయి పార్టీ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పలువురు వైకాపా అసమ్మతి నేతలు ప్రభాకర్‌రెడ్డి, నర్సేగౌడ్, కరుణాకర్‌గౌడ్, వాగేష్, కామరాజు లాంటి వారు మంత్రి పెద్దారెడ్డి ముందే పోలీసులు బెదిరించిన కూడా స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి గురించి వస్తున్న ఆరోపణలనుమంత్రి దృ ష్టికి తీసుకెళ్లి అసమ్మతిని తెలియ జేశారు. ఇంత మంది అధికార పక్ష నాయకులు, తెలుగు దేశం పార్టీ నాయ కులు తమ అసమ్మతిని తెలియజేశారు. ఇంత మంది అధికార పక్ష నాయకు లు, తెలుగు దేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే తిప్పేస్వామిని విమర్శి స్తుంటే తెలుగు దేశం పార్టీలో ఎంఎల్ఎ అభ్యర్థి త్వాన్ని ఆశిస్తున్న ఇన్‌చార్జ్ ఈరన్న మా త్రం నోరు మెదపడం లేదని ఎమ్మెల్యే తిప్పేస్వామితో ఈరన్న మిలాఖత్ అయ్యారా అంటూ తెలుగు తమ్ముళ్లు గుసగుసలాడుతూన్నరు. ఇదే సమయంలో తేదేపా ద్వితీయ శ్రేణి నాయకులు సిసిగిరి, మంజునాథ్ లాంటి యువ నాయకులు స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి అవినీతిపై విరుచుకుపడుతున్నారు. ఇప్పటికైనా తేదేపా ఇన్‌చార్జ్ ఈరన్న వైకాపా ప్రజా వ్యతిరేక విధానాలను, స్థానిక సమస్యలపై ఎంఎల్ఎ తిప్పేస్వామి తీరును ఎండగట్టా లని తెలుగు తమ్ముళ్లు కోరుతున్నారు.

115వ రోజుకు చేరుకున్న గడపగడకు మన ప్రభుత్వ కార్యక్రమం

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

రొద్దం, డిసెంబర్ 26 ప్రభాతార్త

రొద్దం మండల పరిధిలోని పెద్ద మంతూరు పంచాయతీ పి.కొత్తపల్లి రొప్పాల, పెద్ద మంతూరు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యమ్రం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం 115వ రోజుకు చేరుకుంది. కార్యక్రమానికి పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ హాజరై గ్రామ సచివాలయాల్లో ప్రజలకు అందిస్తే సేవలను రికార్డులను పరిశీలించారు. అదే విధంగా గ్రామాల్లోని పూరవీధుల ఉండా తిరుగుతూ ఇంటింటికి వెళ్లి సీయం జగన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నాయని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ధిలో రాజీ లేని పోరాటాలు చేస్తున్నామని.. సాంకే తిక కారణాలతో ఏమైనా సంక్షేమ పథకాలు, పించన్లు, రోడ్లు, డ్రైనేజి కాలు వలు, ఇళ్లు, రేషన్ తదితర సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకోస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సీయం జగనన్న ప్రజా సంక్షేమం అబి. వృద్ధ్యే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని.. అన్ని వర్గాల ప్రజ లకు సముచితంగా న్యాయం జరుగలన్నదే ముఖ్యమంత్రి సీయం. తన సంకల్పమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రా ష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు నియమించి ఇంటి వద్దకు సంక్షేమ పథకాలు అందజేసే ఘనత సీయం జగనన్నదేనన్నారు. అనంతరం నవరత్నాల్లో పొందుబర్చి అమలు చేసిన సం క్షే మ పథకాల బ్రోచర్లను ప్రజలకు వివరిస్తూ అందజేశారు. అర్హులైన లబ్దిదారులందరికి తప్పకుండా సం క్షేమ పథకాలు అందేలా చూడాలని సచివాయల అధికారులకు, సిబ్బందికి, వాలంటీర్లకు సూచించారు. సచివాల యాల్లో ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న లబ్ది సేవాలను ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎంపిపి, జెడ్పిటిసి, స్థానిక సర్పంచ్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, డీలర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బధిరుల క్రీడా పోటీల్లో సత్తా చాటిన బికెయస్ విద్యార్థులు

- అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

బధిర విద్యార్థులను అభినందిస్తున్న జిల్లాకలెక్టర్ నాగలక్ష్మి

బుక్కరాయసముద్రం, డిశంబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి బధిరుల క్రీడా పోటీల్లో సత్తా చాటిన బుక్కరాయ సముద్రం ఆర్డీటి బధిరుల ఉన్నత పాఠశాల విద్యార్థులను సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అభినం దించారు. ఈ సందర్భంగ వారు మాట్లడుతు డిశంబర్ 8వతేది నుండి 10వతేదివరకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రదాన పట్టణం ఏలూరు లో నిర్వహించిన బధిరుల విద్యా ర్థుల క్రీడా పోటీల్లో ఆర్డిటీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపి యన్‌షిప్ సాదించిన బాలబాలి కలతో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ముచ్చ టించారు. 2023 ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో తప్పక విజయం సాదించాలన్నారు. అందుకు అవసరమైన సహకా రం అందిస్తామని విద్యార్థులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలా ంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాల కులు రసూల్, బదిరుల పాఠశాల ప్రదానో పాధ్యాయులు స్వామి, పీఈటీ కృష్ణమూర్తి, విద్యార్థులు తదితిరులు పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ సమాచార కమీషనర్

లేపాక్షి ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న దృశ్యం

ఆర్టీఐ చెన్నారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

లేపాక్షి, డిసెంబర్ 26 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని ఆంధ్రప్రదేశ్ సమాచార కమీషనర్ ఆర్టీఐ కాకర్ల చెన్నారెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం సందర్శించారు. వీరికి దేవాదాయ ఇన్స్పెక్టర్ నరసింహరాజు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు లక్ష్మీనరసిం హశర్మ, శ్రీనివాసులు ఆలయ అతిథి మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాలయం లోని చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్ధాంతరంగ ఆగిపోయిన కళ్యాణమండపం , సీతమ్మ పాదం, అంతరిక్ష స్తంభం, లేపాక్షి డిజైన్లు, తదితర ఆలయ చరిత్రను ఆలయ గైడ్లను అడిగి తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గ, వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అతిథి మర్యాదలతో వారికి శాలువతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ బాబు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నుండి పెదరాసుతోపాటు మరో 5 మంది పార్టీ నుండి బహిష్కరణ

-మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేస్తున్న మాజీ మంత్రి పల్లె, బాధితుడు రమేష్

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 26, ప్రభాతవార్త

బుక్కపట్నంకు చెందిన పెదరాసు సుబ్రమణ్యంతో పాటు మరో ఐదుగురిపై తెలుగుదేశం పార్టీ నుండి బహిష్కరణ వేటు పడింది. సోమ వారం పుట్టపర్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజక వర్గం లోని ఆరు మండలాల కన్వీనర్లతో పాటు మాజీ మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం బుక్కపట్నం మం డలం రాసింపల్లి సమీపంలో తెలుగుదేశం యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆంబులెన్స్ రమేష్ పై పెదరాసు వరదప్ప, లక్ష్మినారాయణ, రాజు, చెన్నప్ప అను వ్యక్తులు దాడి చేయడాన్ని నియోజకవర్గ కమిటీసభ్యులు తీవ్ర ంగా ఖండించారు. సామాజిక మాధ్యమాలలో పెదరాసుపై వ్యాఖ్యలు చేసినందుకు ఈ దాడి జరిగినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంగా పల్లె రఘు నాథ్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీలో ఉంటూ పార్టీ నాయకులపైనే భౌతిక దాడులకు దిగడం సరైనది కాదన్నారు. ఏదైనా సమస్య ఉంటే పార్టీలోని నాయకులకు కానీ, అధిష్టానం దృష్టికి తేవాలే కానీఇలా చేయడం పద్ధతి కాదన్నారు. పార్టీ నియోజకవర్గ కమిటీ వారిపై బహిష్కరణకు తీర్మాణం చేశారని, ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. అనంతరం బాధితుడు రమేష్‌తో పాటు నాయకులందరూ ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కన్వీనర్లు, జిల్లా పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలించిన పిదపనే పింఛన్ల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి) మంది రైతులకు భూ హక్కు పత్రాలు వచ్చాయని అందులో 79 తప్ప మిగిలిన 2,512 పత్రాలలో తప్పులు ఉన్నాయని, వాటిని పునరుద్ధరించిన అనంతరం శాసన సభ్యుల సమ్మతితో షెడ్యూల్ ప్రకారం సంక్రాంతిలోపు పత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. షెడ్యూల్ ప్రకారం జిల్లాలో 461 గ్రామాలకు గాను 333 గ్రామాలలో డ్రోన్ సర్వే పూర్తయ్యిందని, వ్యవసాయ భూములతో పాటు గ్రామ కంఠం, పట్టణాలలో గల ఇతర భూములను సర్వే చేస్తున్నామన్నారు. 3,486 మంది రైతుల భూ హక్కు పత్రాలు ముద్రించబడ్డాయని, ఫిబ్రవరి చివరి నాటికి మరో 15 నుండి 20 గ్రామాలలో సర్వే పూర్తి చేస్తామన్నారు. రీ సర్వే విషయంలో రైతులు ఆందోళన చెందరాదని, తప్పులు లేని భూ హక్కు పత్రాలు ఇవ్వడం జరుగు తుందన్నారు. ప్రతి సోమవారం జరుగుతున్న స్పందనలో 60 నుండి 80 శాతం దాకా రెవెన్యూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అధిక డబ్బులు వెచ్చించి అధికారులకు బొకేలు ఇవ్వకుండా ఆ డబ్బులను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ చేతన్ తదితరులు పాల్గొన్నారు.

"స్పందన" అర్జీలను వేగవంతంగా పరిష్కరించండి

- ఈ నెల 31లోపు ప్రభుత్వ ప్రధాన్యత భవనాలు పూర్తి కావాలి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

స్పందన అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

వీసీ ద్వారా అధికారులకు సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటు చేసిన "స్పందన" కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను వేగవంతంగా పరిష్కరి ంచాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. ఎనుములపల్లి క్రాస్ సమీపంలో ఉన్న ఆర్‌డిఓ కార్యాలయంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమంను జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, డి.ఆర్.ఓ. కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖలు హాజరై ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా అర్జీలను పరిష్కరించాలని సూచించారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా సమస్యను పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ, రీఓపెనింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ల భవనాలు ఈ నెల 31లోపు తప్పనిసరిగా గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి ఆర్‌డిఓ కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, ఉపాధిహామీ, హౌసింగ్, గడపగడపకు మన ప్రభుత్వం, స్పందన తదితర అంశాలపై ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, హౌసింగ్, గడపగడపకు మన ప్రభుత్వం, స్పందన తదితర అంశాలపై ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు హౌసింగ్ ఇతర క్షేత్ర స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇంకా 85 భవనాలు ప్రారంభం కాలేదని, సచివాలయాలకు సంబంధించి 10, రైతుభరోసా కేంద్రాలు 38, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు 37 భవనాలు ప్రారంభం కాని దశలో ఉన్నాయన్నారు. ఈ నెల 31వ తేదిలోపు తప్పనిసరిగా గ్రౌండింగ్ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాకు 67 లక్షల లేబర్ బడ్జెట్ పని కల్పిం చాలని నిర్దేశించిన లక్ష్యంకు ఇప్పటివరకు 65 లక్షల పనిదినాలు మాత్రమే కల్పించడం జరిగిందన్నారు. ప్రతి రోజూ కూలీ లకు అందిస్తున్న వెజ్ రేట్ రూ.212లు ఉన్నదని, దానిని రూ.240లకు పెంచాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం క్రింద మంజూరైన పనుల్లో అక్టోబర్ నెలకు 110 ప్రారంభం కాని పనులు ఉన్నాయని, నవంబర్‌లో మంజూరైనవి 30 పనులు ఉన్నాయని వాటిని వెంటనే మొదలు పెట్టాలన్నారు. హౌసింగ్‌కు సంబంధించి 63వ సిఎస్ఎంసిలో మంజూరైన ఇళ్ళకు సంబంధించి ఇంకా 6,318 ఇళ్ళు మ్యాపింగ్ చేయాలని, 5,180 ఇళ్ళు జియో ట్యాగ్ చేయాల్సి ఉందన్నారు. 5,724 ఇళ్ళకు రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని, వెంటనే మంగళవారం లోపు పురోగతి చూపించాలన్నారు. ఈ నెల 31లోపు ఆర్‌సిలో ఉన్న 4300 ఇళ్ళకు సంబంధించి పురోగతి చూపిం చాలన్నారు. ఆధార్ కార్డు అప్‌డేట్‌కు సంబంధించి ఈ నెల 27 నుండి 30వ తేదివరకు ఆధార్ మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, పాఠశాలలపై ఫోకస్ చేయాలన్నారు. స్పందన గ్రీవెన్స్‌కు చెందిన సమస్యలు రీఓపెన్ కాకుండా నాణ్యతగా సకాలంలో పరిష్కరించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, డిఇ నాగరాజు, పిఆర్‌డిఇ మురళీ మోహన్, డ్వామా పిడి రామాంజినేయులు, కలెక్టరేట్ డి సెక్షన్ సూపరిం టెండెంట్ గోపాలకృష్ణ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, పిఆర్ఎస్ఇ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు మండలంలో సిరిగంధం చెట్లపై మాఫియా కన్ను

- అర్ధరాత్రి వేళల్లో గంధం చెట్లను నరికివేస్తున్న దుండగులు - 15 రోజులుగా సుమారు 6 చెట్లను దొంగలించిన వైనం

సిరిగంధం చెట్లను నరికివేసిన దుండగులు

దుండగలు వదిలివెళ్లిన ద్విచక్రవాహనం

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై

కదిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త : నల్లచెరువు మండలంలో కొంత మంది రైతులు తమ ఇంటి ఆవరణలోనూ బోరుబావుల వద్ద సాగుచేసుకున్న సిరిగంధం చెట్లపై మాఫియా కన్నువేసినట్లు సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సుమారు 10 నుంచి 15 సంవత్సరాలు వయసున్న సిరిగంధం చెట్లను టార్గెట్ చేసుకుని అర్ధరాత్రి వేళల్లో ద్విచక్రవాహనాల్లో వచ్చి చెట్లుకాండం, మొదలుతో సహ నరుక్కొని తీసుకువెళుతున్నట్లు తెలుస్తోంది. ఈ తంతు గత 15 రోజులుగా యధేశ్చగా కొనసాగుతూ ఉండగా గత రాత్రి నల్లచెరువు మండలం తలమర్లవాండ్లపల్లి పంచాయితీ మజరా ఉప్పార వాండ్లపల్లి గ్రామంలో మాజీ జడ్పిటిసి యర్రగొండ నారపరెడ్డి ఇంటి ఆవరణంలో సాగుచేసిన గంధం చెట్ల వేర్లును గుర్తుతెలియని వ్యక్తులు గొయ్యి తవ్వుతుండా పెద్ద శబ్దాలు రావడంతో గ్రామస్తులు మేల్కొని వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా దుండగలు ద్విచక్ర వాహనాన్ని అక్కడే వదలి వేసి పారిపోయారు. జరిగిన సంఘటనపై బాధితులు మాజీ జడ్పిటిసి కుమారుడు రాంకి శోర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సోదరుడు శ్రీధర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఇప్పటికే గత 15 రోజులుగా 6 సిరిగంధం చెట్లను నరికివేసి సొమ్ము చేసుకున్నారన్నారు.

ఆదివారం అర్ధరాత్రి సమయంలో వారు చేస్తున్న ఈ నరికివేత తమ గ్రామస్తులు పసి గట్టి పట్టుకోవడానికి ప్రయత్నించగా దుండగులు పారిపోయారన్నారు. జరిగిన ఈ సం ఘటనపై నల్లచెరువు ఎస్సై వరలక్ష్మికి లిఖిత పూర్వక ఫిర్యాదుతో పాటు సిసి పుటేజి రికార్డులను సమర్పించడం జరిగిందన్నారు. విషయం తెలుసు కున్న ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకుని సిరిగంధం చెట్లను నరికిన ప్రాంతాలను గొయ్యి తీసిన ప్రాంతాలను పరిశీలించారు. కాగా సదరు దుండగులు చిత్తూరు జిల్లా ప్రాంతానికి చెంది నవారు అని కొందరు వారు శేషాచలం అటవీప్రాంతాల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే ముఠా సభ్యులని మరికొందరు చర్చించుకుంటున్నారు.

కేసు నమోదు.... కాగా జరిగిన ఈ సిరిగంధం చెట్ల నరికివేత, దొంగతనంపై ఉప్పార్లపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వరలక్ష్మి తెలిపారు. ప్రస్తుతం దుండగలు వదిలిన ద్విచక్రవాహనం తమ ఆధీనంలో ఉందన్నారు.

రాష్ట్ర ప్రగతికి రాచబాటలు వేస్తున్న సిఎం జగన్ - గడపగడపలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

కదిరి, డిసెంబర్ 26, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధికోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర ప్రగతికి రాచబాటలు వేస్తున్నారని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కదిరి రూరల్ మండలంలోని కుమ్మరవాండ్లపల్లి-2 సచివాలయ పరిధిలో సున్నపుగుట్టతాండా, సిపిఐ కాలనీల్లో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామ ప్రజలు పూల వర్షం కురిపిస్తూ, బాణాసంచా పేల్చి, మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆ గ్రామ ప్రజలతో కలిసి ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ఆరా తీశారు. వృద్ధులు, వితంతువులు, వికాలంగులను ఆప్యాయంగా పలికరి స్తూ సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారమయ్యే సమస్యలకు పరిష్కా మార్గం చూపిస్తూ ముందుకు సాగారు.

ఇంటి పట్టాలులేని అర్హులైన నిరుపేదలకు(పొజిషన్ సర్టిఫికెట్) మంజూరు కొరకు తహశీల్దార్‌ను ఆదేశించారు. తాండాలో సిమెంటు రోడ్లు వేయించాలని ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకురాగా ప్రణాళికలు తయారు చేసి సిమెంటు రోడ్డు వేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని పంచాయితీ రాజ్ అధికారులను ఆదేశించారు. అలాగే అధనంగా విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మీడియా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ముఖ్య మంత్రి జగన్ ఆదేశాల ప్రకారం నేడు కుమ్మ రవాండ్లపల్లి, సున్నపు గుట్ట తాండా, సిఐ కాలనీల్లో గడపగ డపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వపిస్తున్నామన్నారు. సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టలేదన్నారు. అర్హత కలిగి న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందచేయడమే ప్రభుత్వ లక్ష్యంగా సచివాలయ వ్యవస్థ వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటికి చేరుస్తున్న ఘనత తమప్ర